శ్రీరస్తు.

శ్రీనృసింహస్వామినేనమః.

నరసింహశతకము

క. శ్రీమానినీవిమలహృ
త్తామరస దివాకరా సు॥ దర్శనహస్తా
శ్రీమంగళశైలాధిప
ధామా నరసింహనామ ॥ దైవలలామా. 1

క. అంబుధిశయనా! మునిహృద
యాంబుజసంచార! ఫణికు ॥ లాధిపశయనా!
కంబుగ్రీవార్చిత పా
దాంబుజయుగ! శౌరి! మంగ ॥ ళాద్రినృసింహా. 2

క. కుంభీంద్రపాలకా! హరి
కుంభినిపరిపాలకా! య ॥ కుంఠితతేజా!
జంభారివినుత! ఘనకరు
ణాంభోనిధి! దేవ! మంగ ॥ ళాద్రినృసింహా. 3

క. ధర్మము నిలుప జనించితి
వర్మిలియుగయుగమునందు ॥ నయముగనిపుడున్
ధర్మము నిలుపజనింపుము
శర్మదుఁడవు మంగళాద్రి జయనరసింహా. 4

క. రోగంబులు తొమము భూ
భాగంబునఁ బ్రబలె మాయభాగ్యము సమ్య

త్యాగవిహీనులు ప్రబలిరి
యాగమనుత మంగళాద్రి ♦ యనఘనృసింహా. 5

క. అజ్ఞానిని నినుదెలియఁగ
ప్రజ్ఞాహీననుగదయ్య ♦ పాలింపుమినన్
సుజ్ఞానహృదయవాసా!
యజ్ఞానము బాపి మంగ ♦ ళాద్రినృసింహా. 6

క. నిగమములు బలుకఁజాలవు
నగజాపతినిన్నుఁ దెలియ ♦ డట సేవింపన్
జగదీశ్వర! సర్వాత్మక!
అగణితదయ నేలు మంగ ♦ ళాద్రినృసింహా. 7

క. యోగధ్యానవిహీనులు
భోగపరాయణులు ధాత్రి ♦ బొడమిరి స్వార్థ
త్యాగులఁ జేయుము యందఱి
నాగడములు వాపి మంగ ♦ ళాద్రినృసింహా. 8

క. ధ్యానము మౌనము నాత్మ
జ్ఞానము నెఱుఁగంగలేని ♦ కలుషాత్ములు నీ
మానవులగుచుండి రయో
మానుపవే దుర్గుణములు ♦ మాన్యనృసింహా. 9

క. ఘనరోగపీడితులు మఱి
ధనలోభులు క్రోధమతులు ♦ దంభాచారుల్
గుణహీనులైరి నరులిదె
ఘనమతులను జేసిప్రోవు ♦ ఘననరసింహా. 10

క. భుక్తియు రక్తియు యుక్తియు
ముక్తియు భక్తియును శక్తి ♦ మొదలెఱుఁగమయో

ము క్తిప్రదుఁగన మాత్మను
శక్తినొసఁగు మంగళాద్రి ♦ జయనరసింహా. 11

క. అథముఁడును ధర్మమెఱుఁగని
యధికారికి సేవచేయుటన్నంబునకై
యధమత్వముగాదే ఘన
పథమెఱుఁగక మంగళాద్రి ♦ భవ్యనృసింహా. 12

క. సేవింపనేటికే తమ
జీవితముంగడుపనీచు ♦ చిత్తులమది స
ద్భావమున నాత్మశక్తిని
సేవింపఁగరాదె నిన్ను ♦ శ్రీనరసింహా. 13

క. సాకారుఁడన్ననేమి ని
రాకారుండన్ననేమి ♦ యఖిలాంతరథ
రైన్నికరతుల్ న్యాయమతుల్
బాగ్రికటగుణధనులకెన్న ♦ భవ్యనృసింహా. 14

క. ధర్మంబె నీస్వరూపము
ధర్మమయుఁడవీవుసకల ♦ ధర్మరతులె నీ
మర్మమెఱుంగగనేర్తురు
ధర్మవిహీనులకు నీకు ♦ దవ్వునృసింహా. 15

క. ఏవిధినిన్నెఱుఁగందగు
నేవిధిధర్మంబునిలుచు ♦ నెవ్వేళలమా
కేవిధికర్తవ్యమొ నీ
వాకిధిబోధించు మంగ ♦ ళాద్రినృసింహా. 16

క. ఎవఁడు ప్రజోన్నతికైధర
పవిమలమతినేలునతని ♦ పావనయశమే

రవళించునెల్లదిక్కుల
కవివాగ్గత్యంబుచూపి ♦ ఘననరసింహా. 17

క. ధర్మమెఱుంగని చదువును
ధర్మము లేనట్టితెలివి ♦ ధనమునుబ్రదుకుం
కర్మములు వ్యర్థములుగద
ధర్మమె నీతేజమంచు ♦ దలఁతునృసింహా. 18

క. ఏతీరున భావించిన
నాతీరునదోఁచుచుందు ♦ వమలాత్ములకుఁ
భూతదయోన్నతమతులకు
భూతమయాసర్వమీవె ♦ పోలనృసింహా. 19

క. దయనరునకు తోడవెయ్యెడ
దయయేనీరూపమంచు ♦ దలచెదనేనా
దయలేనివాడుశ్రాగోవ
జయముంగాంచంగలేడు ♦ జయనరసింహా. 20

క. ధనలోభమతికి దయయును
వినయముత్యాగంబు స్నేహ ♦ విభవంబునునె
న్నననకెక్కువుధనమే
ఘనమాసద్గుణములుఘనము ♦ ఘనరరసింహా. 21

క. పరహితమతిక వ్వేళను
గురుతింపగహితువేల ♦ ఘోరిమిచూపం
బరహింసాసక్తునకును
గురుకారణమేల చెలుప ♦ గోరునృసింహా. 22

క. అర్థప్రియులెంచును న
ర్వార్థప్రదునిన్నుదెలియ • రజ్ఞానులుభో
గార్థములును గడపటిపురు
షార్థములో లెనని యార్యు • లంద్రునృసింహా. 23

క. శాంతాత్ములు నీభక్తులు
శాంతాత్ములె నిన్నుఁజెంద • జాలుదు రెదలో
శాంతవిహీనులకును నీ
కెంతో దూరంబుజగద •ధీశనృసింహా. 24

క. శాంతవిహీనుండా దివి
జాంతకుఁడౌటనుఁగాంగ జాలె • నానిన్నుమహా
శాంతుడు ప్రహ్లాదుఁడుబహి
రంతరములనిన్నెచూచె • నయ్యనృసింహా. 25

క. శాంతంబె ముక్తినిచ్చును
శాంతవిహీనునకు నాత్మ • సౌఖ్యముగలదా
శాంతమె గౌరవమొసఁగును
శాంతునకగు నిత్యసంత • సంబునృసింహా. 26

క. నిర్మలము నిరుపమానము
ధర్మమయము నీచరితము • దలచెద నాదు
ష్కర్మములు దోగిసిపోవలె
కల్మషహారమంగళాద్రి • ఘనీనరసింహా. 27

క. మిత్రంబులు సుజనులకు ప
విత్రంబులునఘులకాల • విత్రంబులున
త్పాత్రములు పొగడనీదుచ
రిత్రంబులు మంగళాద్రి • శ్రీనరసింహా. 28

క. భూరిభయవిదారణములు
కారణములు మోక్షరాజ్య ♦ గరిమకు నీస 28
చ్చారిత్రవర్ణనలు భవ
హారివి గదె నీవు మంగ ♦ ళాద్రినృసింహా. 29

క. అరివర్గహారివని నిను
బరివరవిధములను భక్తి ♦ భావించి మదిం
దిరముగ నమ్మితి కూరిమి
నరయఁగదే నన్ను మంగ ♦ ళాద్రినృసింహా. 30

క. కల్యాణదాయివని వై
కల్యము లేకుండ గొలుతు ♦ గద వేమాఱుం
గల్యాణము లొసగుము సా
కల్యముగా మంగళాద్రి ♦ ఘననరసింహా. 31

క. మంగళగిరి నిలయా నీ
మంగళతరమహితగుణస ♦ మాజం బెన్న
న్మంగళము లొసఁగు నెపుడు శు
భాంగా మమ్మేలు మంగ ♦ ళాద్రినృసింహా. 32

క. ఎవ్వఁడు నిను మది నమ్మునొ
యెవ్వని రక్షింపనీవు ♦ నెంతువొ వాని
న్నెవ్వగలఁ గుంద జేతువు
నవ్వులకో యేమొ గాని ♦ నవ్యనృసింహా. 33

క. అపనిందల నొందింతువు
నపరాధియటంచు మనుజు ♦ లనఁ జేతువు నీ
చపుదశ నొందింతువు నీ
కృపచూపవు గాదె మొదట ♦ శ్రీనరసింహా ! 34

క. అప్పటికిని నిశ్చలమతి
చప్పక నిన్నాత్మ నెంచు ♦ ధర్మాత్ముని నీ
వెప్పటికిని రక్షింతువు
చెప్పితి నే నిదినిజంబు ♦ శ్రీనరసింహా! 35

క. పలుక నశక్యంబగు మది
దలఁచిన కొలఁదినివిచిత్ర ♦ తరమగు నీలీ
లలు నిట్టివనినుతింపఁగ
నలవియొక్కో యెవరికైన ♦ ననఘనృసింహా! 36

క. ముక్తిసతీమణిమాళిని
ముక్తామణులగు నీపద ♦ ములు పొగడఁగ న
వ్యక్తను నే నేరఁజుమీ
శక్తిత్రయమూర్తి వీవు ♦ జయనరసింహా! 37

క. పొంతనములు ముక్తిశ్రుతి
కాంతా సీమంతవీధి ♦ ఘనభూషలు పా
దాంతమహితదీధితులా
ద్యంతస్థితిరహితమంగ ♦ ళాదినృసింహా! 38

క. ఏ తేజ మనలశశిఖ
ద్యోతాదులయందు వెలుఁగు ♦ నో భూతౌఘం
బే తేజముచే నలరెడి
నాతేజమెగొలుతు మంగ ♦ ళాదినృసింహా! 39

క. శ్రీకరము నఖిలశత్రుని
రాకరమును మహితకీర్తి ♦ కాకరమును సౌ
ఖ్యాకరమగు కల్యాణగు
ణాకర నీసేవ మంగ ♦ ళాదినృసింహా! 40

క. బాలుఁడు ప్రహ్లాదునిలో
నాలోచింపంగఁ బెద్ద • యగునారదులో
చాలవెలుఁగు నీ తేజము
లాలిత గుణజాల నేదఁ • లంతు నృసింహా! 41

క. చారుతరమంగళాద్రి ఘ
నారామవిహారకౌతు • కాయత్తమతీ!
సూరిజన హృదయ పద్మవి
హారా! రవితేజ! మంగ • ళాద్రినృసింహా! 42

క. మంగళతర మంగళగిరి
శృంగాగ్రవిహారనార • సింహాకారా
సంగరహితమునిమానస
రంగస్మణిపీఠవాస • రమ్య నృసింహా! 43

క. సామాదిగానలోల ని
రామయుఁడవు భూతమయుఁడ • వమలుఁడ వనుచుం
బ్రేమంబున నుతిచేతును
కామితఫలదాతవీవు • ఘన నరసింహా! 44

క. సారస దళలోచన నీ
చారుపదాంబుజయుగంబు • సద్భక్తిని హృ
త్సారసమునఁ గొల్చెదభవ
తారకమని మంగళాద్రి • ధామనృసింహా 45

క. ఆద్యమ నిర్వచనీయము
హృద్యము నిర్వధిక మనుఘ • మేయము శ్రుతిసం
వేద్యంబునీదు చరితం
బాద్యంత విహీన మంగ • ళాద్రి నృసింహా! 46

కం. ప్రజ్ఞానులు నిశ్చలది
వ్యజ్ఞానులు నైనఁ దెలియఁ ♦ గానేరరు నే
నజ్ఞాని నెఱుఁగనేర్తు నె
ప్రజ్ఞానమయస్వరూప ♦ భవ్యనృసింహా! 47

కం. నిరవధివై నిర్విధివై
నిరంజన నిరామయతను ♦ నెఱివెల్గెడి ని
న్నరసి తెలియంగఁగలరే
హరసురవిధు లైనమంగ ♦ ళాద్రినృసింహా! 48

కం. నిను సగుణుఁడు సాకారుం
డనినను నిర్గుణుఁడు మఱి ని ♦ రాకారుండే
యనినను నెటు లెన్నిన నా
మనమున నానంద మొదవు ♦ మాన్యనృసింహా! 49

కం. వేదండవరద బాయక
నీదుపదాబ్జములు గొలుతు ♦ నిశ్చలమతిన్
నీదరి జేరితి నన్నుఁ ఘ
నాదరమునఁబ్రోవుమంగ ♦ ళాద్రినృసింహా! 50

కం. నానాథుని సఫలీకృత
మనోరథునిఁ జేసి ప్రోవు ♦ మా! దయతోడన్
నీనామమె దలఁచెద నీ
యానసుమా! మంగళాద్రి ♦ యమలనృసింహా! 51

కం. నమ్మితి నీపదయుగళము
నెమ్మదిని నిరంతరంబు ♦ నిండినభక్తిన్
నమ్మినఁ బ్రోచుట నీకును
సొమ్ముగదే మంగళాద్రి ♦ శుభనరసింహా! 52

క. భూషింపనేరఁ జెక్కులు
శేషశయన! నిన్ను మదిని ♦ సేవింతు మమున్
బోషింపు మార్తరక్షక
భూషణమిదిగాదె నీకుఁ ♦ బుణ్యనృసింహా! 53

క. నీపదము లెన్నువారల
నాపదలనుబాపి సుఖము ♦ లందింపంగా
తాపత్రయాబ్ధి గడవఁగ
నీపనిగదె మంగళాద్రి ♦ నిలయనృసింహా! 54

క. తెలిసియుఁ దెలియక తప్పులు
పలికినచో దేవ! మదిని ♦ బాటింపక ని
శ్చల భక్తి నొసఁగి ప్రోవుము
అలఘు దయానిలయ మంగ ♦ ళాద్రినృసింహా! 55

క. సతులకు పతియందు బ్రియో
న్నతి భూతదయాంచితియును ♦ నయ విద్యాసం
తత ధైర్యమతియు సజ్జన
హితమతియు నొసంగి ప్రోవు ♦ మీశనృసింహా! 56

క. మానవతులపై మది సను
మానమనూయయును బాపి ♦ మాత్సర్యమతు
ల్మాన కపటంపు మోపుట
యేనాఁడును గలదు మానవె ♦ యీశా! నృసింహా! 57

క. ఇది నిజమా కాదా యని
మదిలోఁ జర్చింపకారుల ♦ మదిఁగలఁగం బె
ట్టిదముగఁ బలుకుచు దోస్తుచు
ముదమగు దుష్టులకు విమల ♦ మూర్తినృసింహా! 58

క. సోదరభావోన్నతి మరి
యాదవిహీనులకుఁ దెలియ ♦ దకటా! కాలో
న్మాదంబటంచు నితరుల
కావని తిట్టుటయె తెలియుఁగాని నృసింహా! 59

క. తరుణులఁ జుల్కదనంబుగ
నరయక నెవ్వేళ గౌర ♦ వార్హలటంచుం
గరము దలంపగఁ జేయుము
పురుషుల నెమ్మనములందు ♦ బుణ్యనృసింహా! 60

క. తన బాహుకలిమి దైవం
బును సత్యమున న్మిన్న ద్రోహ ♦ మును జేయక ని
మ్మనమున సుఖ మొందఁగనీ
జనులకు బోధింపుమీవు ♦ జయనరసింహా! 61

క. తలిదండ్రులకును బిడ్డల
కిలను సహోదరులకైన ♦ నెయ్యెడ వైరం
బులు పెంచు ధనము నేటికిఁ
గలిగించితి వీజగమున ♦ ఘననరసింహా! 62

క. తల్లినిబిడ్డలు బిడ్డలఁ
దల్లియు భగినులను నన్న ♦ దమ్ములు హితులుం
గల్లరులై ధనమునకై
చల్లగ మోసంబొనర్తు ♦ జయనరసింహా! 63

క. స్వార్థపరులైన దుర్మతు
లర్థము నార్జించి కీర్తి నాశింపరు స
ర్వార్థప్రదుని నిను గాంతురు
స్వార్థత్యాగులుగదయ్య ♦ జయనరసింహా! 64

క. అందఱు పరమార్థమతిం
జెంది చరించినను గీర్తి • జెందదెవరికిన్
గొందఱు లోభులునుండినఁ
బొందుదుర్యశము నొక్క పుణ్య • పురుషనృసింహా! 65

క. ధృతరాష్ట్రు నగ్రపుత్రుఁడు
హితమతి ధర్మాత్ముఁడైన • నీకే ధర్మజు సం
గతియేల వ్యాసునకు భా
రతరచనావసరమేల • రమ్యనృసింహా! 66

క. పరు నష్టపఱచుమతికిఁ
బురుడింపఁగరానిసుఖముఁ • బొందుధరిత్రిం
బరులాభం బెదగోరెడు
పురుషుండిహసుఖముగోరఁ • బోడు నృసింహా! 67

క. పరహితరతమతి నెన్నఁగ
బురుడింపఁగరాని యశము • బొందుధరిత్రిం
గురుతరసుఖమానసుఁడై
పరమపదమునందుఁ జేరు • భవ్యనృసింహా! 68

క. ధర్మమునకై త్రైశంకుఁడు
ధర్మసుతుఁడు నలుఁడు రామ • ధరణీశ్వరుడున్
నిర్మలకీర్తిధనులు స
త్కర్ములు బాధలుసైచిరి • కద నరసింహా! 69

క. సత్యమునకు సంకెలలు న
సత్యమునకు నందఁములు • సత్యముచుమిన్నా
సత్యరతుఁడు దివికేగియు
నిత్యము బుధవరులు పొగడఁ నెగడునృసింహా! 70

క. సురవైరిని యాచించుట
సురలకొఱకె కాని, నీదు ♦ సుఖమునకా నీ
పరహితశీలమె రక్షా
భరణం బైయొప్పె నీకు ♦ భవ్యనృసింహా.

క. కపిలుడవై ఘనతత్త్వము
నుపదేశించితి విదేశ ♦ హూతికి దయతో
నపగతకల్మషులకు నీ
కృపగల్గును మంగళాద్రి ♦ శ్రీనరసింహా! 72

క. వెజ్జవు భవరోగములకు
నొజ్జవు విద్యలకు బుధజ ♦ నోత్తములకు నీ
ముజ్జగముల కీశుఁడవని
సజ్జనులు నుతింతురయ్య ♦ జయనరసింహా· 73

క. దనుజపతికి మోక్షపురీ
ఘనతరపట్టాభిషేక ♦ కాలమునందున్
గనకపు సింహాసనములు
ననఘ మునీయూరుయుగళ ♦ మయ్యెనృసింహా! 74

క. నీపాదసేవకులకును
రూపింపగ సుప్రసన్న ♦ రూపివి పరసం
తాపకులకు గోపకులకు
పాపులకును భయకరుడవు ♦ భవ్యనృసింహా· 75

క. ఎక్కడఁజూచిన నీవే
యొక్కరుఁడవు పిక్కటిల్లి • యుండెదవైన
న్నిక్కముఁ దెలియనివారల
కెక్కడ జిక్కవుగదయ్య • యీశనృసింహా 76

క. సతులును శూద్రులు విద్యో
న్నతి నెఱుఁగనివారు పేదనరులును సత్యా
వ్రతులై నమ్మిన బ్రోతువు
హితకారివి సర్వసముఁడ • వీవు నృసింహా! 77

క. కులమును మతమను భేదము
దలపంగా నీకు లేదు • సముఁజూతువు నిం
దలచిన నిర్మలచిత్తుల
కలుషంబులు వాపి ప్రీతి • ఘననరసింహా! 78

క. ప్రణవస్వరూప! నీపైఁ
బ్రణయంబున వినుతి జేసి • ప్రణతులొనర్తుం
గణుతింపరాని పదవిం
గణనాతీతుఁ డఁయొసంగ • గదె నరసింహా 79

క. సత్యం బెఱుంగఁజాలరు
సత్యముఁబలుకంగ లేదు • సాధుజనుల యౌ
న్నత్యంబుఁజూచి సైఁపరు
సత్యంబీమాట దుష్ట • జనులు నృసింహా 80

క. లోకావళి యెల్లప్పుడు
నీకుక్షి నడంగుఁ బొడము • నిలుచు న్వెలుగుం
లోకేశ! నిన్ను నుతింపఁగ
నాకలవియె మంగళాద్రి • నవ్యనృసింహా 81

క నిర్మలహృదయులఁ జేయుమి!
ధర్మంబులు దెలిపి మాకు ♦ దండ్రీ! మాదు
ష్కర్మములఁ బాపి ప్రోవుమి!
శర్మదచారిత్రి దేవ ♦ జయనరసింహా! 82

క ఒకనుంత చదువొసంగితి
వికలంకా! నిను ♦ నుతింపనయ్యెను నాకీ
సకలజ్ఞనుగానుసుమీ!
యకలుషదయనేలుమంగ ♦ శాద్రినృసింహా! 83

క. పతియును గురుజనులును గను
హితమతులగుటన్నుతించి ♦ యిటువ్రాసితినో
నుతనీయ యెల్లవారల
హితవిదోన్నతులఁ జేయు ♦ మీవునృసింహా! 84

క భువనభరం బుశీపిన నీ
యవిరళ మహిమాన్వితములు ♦ ననఘంబులు నీ
యవతారంబులు పొగడఁగ
నవనిశరంబైనఁ జెప్ప ♦ నింతునృసింహా! 85

క. ఖలుఁడగు నసురుఁడు ప్రాజను
వులు హరియింపంగ వానిఁ ♦ బొలియించిననీ
జలచరతనువు నుతింపఁగ
నలవియెకో మంగళాద్రి ♦ యసులనృసింహా! 86

క. మేటిగిరి భరించితి తా
మేటివినై దేవతలక ♦ మ్మృతమిడితివిగా
బోటివినై నీకగు స
య్యాటలె యాపనులు మంగ ♦ శాద్రినృసింహా 87

క. పటుదంష్ట్రా భీకరముగను
సటాజనితవాతభిన్న ◆ జలదౌఘంబౌ
కిటిరూపంబున దైత్యుని
హటమడచితిగాదె ◆ మంగళాద్రినృసింహా! 88

క. శరదిందురేఖఁబోలెడు
వరదంష్ట్రాగ్రమునఁదాల్చి ◆ వస్నదలిర్చెం
ధరవుణ్యమేమి చేసెనొ
యరయంగా దేవ! మంగ ◆ ళాద్రినృసింహా

క. నరరూపము సగము మహా 89
హరిరూపము సగము దాల్చి ◆ యమరులు వొగడన్
బరువడిఁగంబము వెడలితి
సురవైరికుమారుఁ బ్రోవ ◆ శుభనరసింహా! 90

క. శిఖనఖములు వజ్రాయుధ
నఖముల్ దనుజేంద్రుఁగూల్చ ◆ ధన్యాత్ములకు
న్సుఖములు సుఖములు నఖముల
నఖిలేశా! మదిదలంతు ◆ నయ్యా! నృసింహా. 91

క. శుభకరమునఁ బ్రహ్లాదుని
కభయము నొసంగితివి మాకు ◆ నాగతి దయతో
నభయంబొసంగు మరివ
ర్గభయంబును బాసి శ్రీశ ◆ రమ్యనృసింహా! 92

క. అరుణసటాభరచరితా
ధరభ్రూకుటీకుటిలధవళ ◆ దంష్ట్రోజ్జ్వలమౌ
నరసింహరూపమెంచిన
నరుఁడౌగదవయ్య! మంగళ ◆ శ్రాద్రినృసింహా. 93

క. నిశ్చలభక్తుని బ్రోవఁగ
గుశ్చితు నాభువనకంట ♦ కునిఁ గూల్పఁగనే
మాశ్చర్యమూర్తి రక్షక !
నిశ్చలమతినిమ్ము మాకు ♦ నేడునృసింహా. 94

క. వామనుఁడవునై భువన
స్తోమంబులు పాదయుగముతోఁ ♦ గొల్చితిగా
నీమహిమ వింతి సురర
క్షామన మమ్మేలు మంగ ♦ ళాద్రినృసింహా 95

క. భీమకుఠారంబున భృగు
రాముఁడవై దుష్టులైన ♦ రాజన్యుల సం
గ్రామమునఁ గూల్చిజగదభి
రాముఁడవై యలరినావు ♦ రమ్యనృసింహా. 96

క. దశవదన వదనపంకజ
శశివై రఘురాముఁడౌచు ♦ జనియించితివా
దశరథపుణ్యఫలమవై
యసదృశచారిత్ర మంగ ♦ ళాద్రినృసింహా. 97

క. కృష్ణార్తిహారివై రిపు
జిష్ణుఁడవై నిహతగర్వ ♦ జిష్ణుఁడవగు చుఁ
గృష్ణరహితులను బ్రోచితి
కృష్ణాఖ్యను మంగళాద్రి ♦ శ్రీనరసింహా. 98

క. నను నెవ్వరు దూషించిన
ఘనదేహవారియందు ♦ గార్పణ్యంబుఁ
మనమునఁ జొరనీకుండెడు
ఘనశక్తి నొసంగు నాకు ♦ ఘననరసింహా. 99

క. విశ్వమయత నొప్పెడు నో
విశ్వేశ్వర ! నీదురూపు ♦ విమలాత్ములు నై
శాశ్వతభక్తిఁ దలంచిన
శాశ్వతసుఖపదవిగలుగు ♦ జయనరసింహా. 100

క. దివ్యంబై మునిజనసం
భావ్యంబై రవిసహస్ర ♦ భాస్వరమై సం
సేవ్యంబు సుజనులకు నో
యవ్యయ నీరూపుమంగ ♦ ళాద్రినృసింహా! 101

క. ఈయుగపుమహిమయేమో
మాయోపాయంబు లేక ♦ మన లేరెవరుఁ
మాయోపాయము లేని య
మాయకు వంచింత్రు దుష్ట ♦ మతులు నృసింహా. 102

క. కలికాలమహిమసతులను
దలఁపంగా సతులె తిట్టఁ ♦ దలతురు కట్టా !
పలుకం దెలియ నశక్యం
బిల దుష్టులమానసంబు ♦ లీశనృసింహా 108

క. పశులను వంచన సేయక
పరహితరతమతియుగలిగి ♦ వర్తించిన నా
నరులఁ దెలివివిహీనులఁటని
దురితాత్ములుగేలిసేయు ♦ దుసనరసింహా. 104

క. ఇతరుల యమాయకత గు
క్నతులు దెలివిహీనతయని ♦ మదినెంతురు పాం
డుతనూజులసాధుత్వము
ధృతరాష్ట్రతనూజులెఱిగి ♦ రే నరసింహా. 105

క. పరసతిఁ దన సోదరిగా
నరయుచు వారియశముగని హర్షించెదు నా
పరమపురుషులకు నిరతము 106
వరభక్తి నమస్కరింతు వర నరసింహా.

క. నిర్మలచిత్తుల హృదయము
నిర్మలమే యనుచుఁ దెలియనేర రకుమతుల్
నిర్మలమతులం జేయుమి!
నర్మిలి నీవెల్లవారి నన్యనృసింహా. 107

క. బిడ్డల యందైనను కడు
చెడ్డతనముగలుగువారి సేవింతు ప్రమదిం
దొడ్డగ వెఱతును నోటికిఁ
జెడ్డతనమె మంచిదేమొ శ్రీనరసింహా. 108

క. అపనిందల మోపి ననుం
గపటముతోఁ జూచి చుల్క గనెంచిన నీ
చపుఁగఠినోక్తులు వల్కిన
నెపుడును ఘనశాంతమిమ్ము యీశనృసింహా. 109

క. ఘనకీర్తి యిహమునను బర
మున ముక్తి నొసంగి మోద మును జూపుమునీ
కృపఁ గోరితి శ్రీకరుడవు
నపగతకల్మషుఁ మంగళాచలరమణా. 110

క. కరుణానిలయుడ వాశ్రిత
వరదుండవు సాధుహృదయవాసుడవని నే
దిరముగ నమ్మితి గూరిమి,
నరయుమి నరసింహమంగళాచలరమణా. 111

గీ. మాల్యశైలేంద్ర శృంగాగ్ర ♦ మణివిరాజి
తీకృతివి నీవె శ్రీమంగ ♦ శాద్రిశృంగ
వాసుఁడవు నీవె శోభక ♦ వరదమాకు
సర్వశుభములు నీ్రితినొ ♦ సంగుమయ్య. 112

గీ. పరమశాంతము నిమ్మంచుఁ ♦ బరమభక్తి
వేడుచుంటిని దయలేదె ♦ విశ్వమూర్తి
యక్కటా తలచూపు న ♦ హంకృతి యపు
డప్పు డిది యేమిపాపమో ♦ యరయజాల. 113

ఉ. హారికి మంగళాద్రిశిఖరాగ్రవిహారికి వేదమార్గసం
చారికి సాధుమానసలసన్మణిమందిరసుప్రచారికిన్
కూరిమినేలు మము కోరికలీరికలెత్తమొక్కుడుం
సారవిచారమానసను సజ్జనసన్నుతిపాత్రజేయగన్. 114

క. ధననష్టమొనగానీ
నను జుల్కనచేసి తూల ♦ నాడిన విననా
డిన నేరినైన గినియక
ఘనశాంతముతో జరింప ♦ గా ధృతినిమ్మా. 115

గీ. మోసకారితనము దోసకారితనంబు
మాయువిచ్చకంపు మాటనేర్పు
పరధనంబుకాసపడెడు మానసవృత్తి
మాకు నీవలదుచుమా నృసింహా. 116

By the Same Author.

అంబరీషవిజయము పదరసభరితము ప్రబంధము 0-12-0

లక్షణాపరిణయము. డిటో 0-12-0

నర్మదా పురుకుత్సీయము. నాటకము 0_12_0

లోకతంత్రము-అనులోకాపలోకనము [నవల] 0_12_0

శ్రీగాంధిపాటలు 0_ 2-0

శ్రీఆంజనేయస్తవము 0- 1-0

శ్రీరాజరాజేశ్వరీ నక్షత్రమాల. 0_2_0

శ్రీమంగళాద్రి నృసింహశతకము. 0-2-0

ఇవి మొదలుగాగల సుప్రసిద్ధ ఆంధ్రగ్రంథములు పెక్కుగలవు.

రంగుల చిత్రపటములు.

1. దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారి పటము. 0_2-0
2. రామదాసు ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాల కృష్ణయ్యగారి చిత్రపటము. 0_2-0

డజను.కు 1-2-0; 100 రు. 6-4-0

కార్యదర్శి

విద్యావిలాససభ

బెజవాడ,